ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 02.04.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో  పంటలు నష్టపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగాన్ని ఆదుకునే విధంగా తక్షణం చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.
2. దేశంలోని అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీదని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.
3. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ ఈరోజు కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో రైతు దీక్ష చేపట్టారు.
4. ఛత్తీస్‌గఢ్, బస్తర్ డివిజన్‌లోని బీజాపూర్ జిల్లా, గంగలూర్ లెండ్రా అడవుల్లో ఈరోజు భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు మరణించారు.

**BRS:**

రాష్ట్రంలో సరైన సాగునీటి సరఫరా లేక, అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వెంటనే సహాయ చర్యలు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా వాగ్దానం చేసిన మేరకు ఎకరా పంట నష్టానికి 25 వేల రూపాయల నష్ట పరిహారం, ధాన్యం కనీస మద్దతు ధరతో పాటు క్వింటాలు ధాన్యానికి 500 రూపాయల బోనస్, రైతు భరోసా, 2 లక్షల రూపాయల పంట రుణమాఫి అందించాలని డిమాండ్ చేసింది. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతూ మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి నేతృత్వంలోని బిఆర్ఎస్ శాసనసభ్యుల బృందం ఈరోజు రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి

శాంతికుమారికి ఒక వినతి పత్రం అందజేసింది. మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, గంగుల కమలాకర్, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద గౌడ్, పాడి కౌశిక్ రెడ్డి, శేరి సుభాష్ రెడ్డి, ప్రభృతులు ఈ ప్రతినిధి బృందంలో ఉన్నారు. అనంతరం సూర్యాపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ పక్షపాత దోరణి, నీటి నిర్వహణలో అసమర్థతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు.

**PN**

**BANDI:**

సాగునీరు అందక పంటలు ఎండిపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని, 2 లక్షల రూపాయల పంట రుణాలను మాఫీ చేయాలని,  వరికి క్వింటాలుకు 500 రూపాయాలు బోనస్  చెల్లించాలన్న డిమాండ్లతో  బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , ఎంపీ బండి సంజయ్ ఈరోజు కరీంనగర్      జిల్లా కలెక్టరేట్ లో      రైతు దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంజయ్... అకాల వర్షాలకు అలాగే పంటలకు తగినంత నీరందక రైతులు పంటలు నష్ట పోయారని, ఈ నష్ట పరిహారాన్ని రైతులకు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు.  కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నిక  ల సందర్భంగా ఇ చ్చిన హామీల మేరకు బాధిత రైతులకు తక్షణమే 25 వేల రూపాయల నష్ట పరిహారం చెల్లించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలు తెరవాలని,  వరికి క్వింటాలుకు 500 రూపాయాలు బోనస్      చెల్లించాలని డిమాండ్ చేశారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని అన్ని మండలాల్లో డిమాండ్లతో కూడిన పిటిషన్ ను అధికారులకు అందజేశారు.

**PTC, KRM**

**KISHAN:**

వచ్చే లోక్ సభ ఎన్నికలు దేశ ప్రధానమంత్రిని నిర్ణయిస్తాయని కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఈరోజు తమ సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని అంబర్ పేట్ లో జరిగిన ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతూ కిషన్ రెడ్డి... కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు నరేంద్ర మోదీ నాయకత్వం విస్తరించిందని చెప్పారు. కోవిడ్-19 వంటి మహమ్మారితో సహా దేశంలోని పలు సమస్యలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ

పరిష్కరించారని అన్నారు. కోవిడ్ మహమ్మారి సమయంలో ఉచిత వ్యాక్సిన్లను ప్రోత్సహించడం, అందించడం, ఉచిత బియ్యం పంపిణి చేశారని శ్లాఘించారు. నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్ల ఆధునీకరణతో పాటు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో విమానాశ్రయంలో వంటి సౌకర్యాలు కల్పించాలని కిషన్ రెడ్డి కోరారు.

**PN**

**DHARANI:**

ధరణి పోర్టల్ ద్వారా జరిగిన అవకతవకలపై న్యాయ విచారణకు ఆదేశించాలని - బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈరోజు హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ వల్ల 20 లక్షల మంది రైతులు భూములు కోల్పోయారని , ప్రభుత్వ రికార్డుల నుంచి లక్షలాది ఎకరాల భూములు మాయమై ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లాయని ఆరోపించారు. ధరణి అవకతవక వెనుక ఉన్న వ్యక్తులను బయట పెడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని , అయితే అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటిన ప్పటికీ ఆ దిశగా ప్రయత్నాలేమి చేయలేదని అన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి రాష్ట్రంలో 24 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని , కాగా గత పదేళ్లలో ఈ భూములు కేవలం ఆరు లక్షల ఎకరాలకు కుదించుకు పోయాయని మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

**DESK**

**KANNA RAO:**

మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు సమీప బంధువు కల్వకుంట్ల కన్నారావు ను ఈరోజు భూకబ్జా కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు . రంగారెడ్డి జిల్లా మన్నెగూడ భూవివాదం కేసులో కన్నారావు ప్రధాన నిందితుడు. ఈ కేసుకు సంబంధించి కన్నారావు పలువురిపై దాడి కి పాల్పడ్డాడని కూడా ఆరోపణలు ఉన్నాయి. మన్నెగూడలో సుమారు 2 ఎకరాల స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నించారనే ఆరోపణలపై ఆధిభట్ల పోలీస్ స్టేషన్ లో కన్నారావుతో పాటు మరో 35 మందిపై కేసు నమోదైంది . ఈ కేసుకు సంబంధించి కన్నారావు ముందస్తు బెయిల్ పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించింది.

**PN**

వనపర్తి ఎమ్మెల్యే

దళిత, బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం చేసిన బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అనీ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో సర్దార్ సర్వాయి పాపన్న 315వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బహుజనుల రాజ్యాధికారం కోసం భూస్వాముల మీద పోరాటం చేసి న గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు.

పిటిసి, వనపర్తి

**SURYAPET**

ఉమ్మడి నల్గొండ జిల్లాలో రాష్ట్ర మంత్రివర్గంలో ఇద్దరు మంత్రులు ఉన్నప్పటికీ జిల్లాలో అభివృద్ధి జరగడం లేదని, పంట పొలాలు నీరందక ఎండిపోతున్న ప్పటికి మంత్రులు ఏమీ చేయలేకపోతున్నారని - నల్గొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి సైదిరెడ్డి ఆరోపించారు. కోదాడలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సైదిరెడ్డి ... బిజెపి అంటేనే అభివృద్ధి అని , దేశంలో ఎటువంటి గొడవలు లేకుండా చేసిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీదని అన్నారు. ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో ప్రపంచ దేశాల్లో భారతదేశం ఎంతో గుర్తింపు తెచ్చుకుందని, సాధ్యం కాదనుకున్న అయోధ్య రామాలయాన్ని కట్టి చూపించారని అన్నారు.

**PTC, SURYAPET**

**MAOISTS:**

ఛత్తీస్‌గఢ్‌లో ఈరోజు భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో తొమ్మిది మంది మావోయిస్టులు హతమయ్యారు. సీఆర్పీఎఫ్ , కోబ్రా బెటాలియన్ , డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , స్పెషల్ టాస్క్ ఫోర్స్ సంయుక్త బృందం - బస్తర్ డివిజన్‌లోని బీజాపూర్ జిల్లా, గంగలూర్ లెండ్రా అడవుల్లో జరిపిన గాలింపు చర్యలలో భాగంగా ఈ ఎదురుకాల్పుల సంఘటన చోటు చేసుకుంది. కాల్పుల అనంతరం 9 మంది మావోయిస్టుల మృత దేహాలను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకుంది. సంఘటనా స్థలంలో కొన్ని ఆయుధాలు, మందుగుండు సామగ్రిని కూడా స్వాధీనం చేసుకున్నారు. ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

**NSD**

**WEATHER:**

రాగల మూడు రోజుల్లో తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో అక్కడక్కడా తీవ్రమైన ఎండలు, ఉక్కపోత వాతావరణం నెలకొంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వచ్చే ఐదు రోజుల్లో రాష్ట్రంలో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగవచ్చని వాతావరణ కార్యాలయం తెలిపింది. కాగా, నిన్న ఆదిలాబాద్ జిల్లాలో అత్యధికంగా 41.3 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

**PN**

**RALLY:**

గద్వాల్ జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ జిల్లా అధికారులతో కలిసి ఈరోజు జిల్లాలో ఓటు హక్కు  అవగాహన ర్యాలీ నిర్వహించారు.  SVEEP కార్యక్రమంలో భాగంగా కృష్ణవేణి చౌక్ నుంచి 5K రన్‌ను అపూర్వ చౌహాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చౌహాన్... రాజ్యాంగం ఎలాంటి వివక్ష లేకుండా  దేశ ప్రజలందరికీ  ఎన్నికల్లో సమాన ఓటు హక్కు కల్పించిం దని అన్నా రు.  ప్రతి ఒక్కరు   తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అదనపు కలెక్టర్ కోరారు.

**STRINGER**

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 02nd APRIL, 2024**

**SDP :BSR**



**MAOISTS :**

In Chhattisgarh, nine Maoists were killed in an encounter with security forces today when a joint team of CRPF, CoBRA battalion, District Reserve Guard and Special Task Force was on a search operation in Gangaloor area of Bijapur district in Bastar division.  The exchange of fire took place in the jungles of Lendra.  After the gun battle, security personnel recovered bodies of nine Maoists. One Light Machine Gun- LMG, a Barrel Grenade Launcher- BGL and other arms and ammunition were also recovered from the spot. Search operation in the area is still going on.   07 NSD

**BANDI :**

BJP National General Secretary and MP Bandi Sanjay Kumar commenced his Rythu Deeksha at the Karimnagar District Collectorate today, demanding waiver